


కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 17, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## మధిర క్యాంపు ఆఫీస్‌కు పోటెత్తిన అభిమానులు

- సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ సమస్యలు విన్నవించిన ప్రజలు
- పింఛన్ ఇప్పించాలని మొర పెట్టుకున్న మస్తాన్ బి షేక్ కుటుంబ సభ్యులు
- రాష్ట్రస్థాయి క్రీడాకారులను అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కనుమ పండుగ రోజున కలిసి శుభాకాంక్షలు చెప్పడానికి ఖమ్మం జిల్లా ఉమ్మడి వ్యాప్తం గా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, భట్టి విక్రమార్క అభిమానులు, ఆయా పార్టీల నాయకులు, జిల్లా అధికార యంత్రాంగం మంగళవారం పెద్ద ఎత్తున మధిరకు కదిలి వచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సందర్శకుల రాకతో సంక్రాంతి సందడి కిటకిటలాడింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం మిగతా 2లో..

## ఖమ్మం జిల్లా కలల ప్రాజెక్ట్ సీతారామ..

- తుమ్మల రాకతో వేగవంతం..
- ప్రశంసలు కురిపిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రజలు

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి







ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి వరప్రదా యని “సీతారామ ప్రాజెక్ట్”. నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలకే పరిమితమైన ఈ ప్రాజెక్ట్ కేసీఆర్ పాలనలో కార్యరూపం దాల్చిం ది. ఆ తర్వాత తుమ్మల నాగేశ్వరరావు ఓటమితో గడిచిన ఐదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. తాజాగా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా అవకాశం దక్కించుకున్న తుమ్మల సీతారామ పనులను వేగవంతం మిగతా 2లో..

## కెరటంలా ముందుకెళ్లాలి..

- కెరటం మీడియా కేలండర్ ఆవిష్కరణలో టీయూడబ్ల్యూయుజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- పాల్గొన్న జర్నలిస్ట్ యూనియన్ నేతలు చిర్రారవి, సామాజిక ఉద్యమకారుడు బానోత్ భద్రూనాయక్..

ఖమ్మం టౌన్, జనవరి17

డిజిటల్ మీడియా రంగంలో తనదైన శైలిలో ముందడుగు వేస్తూ ప్రజల పత్రికగా ఆధారాభి మానాలు పొందుతున్న కెరటం న్యూస్ డిజిటల్ దినపత్రిక అలుపెరగని కెరటం లా ముందుకెళ్లాలని టీయూడబ్ల్యూయుజే (టీజేఎఫ్ 143) యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట మిగతా 2లో..





# ఖమ్మం జిల్లా కలల ప్రాజెక్ట్ సీతారామ..

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తయితే తన జీవితం సాఫల్యం అవుతుందన్న తుమ్మల ఆ దిశగా అడుగులు వేస్తున్నారు.

## దశాబ్దాల సాగునీటి కలకు ఊపిరి..

తలాపునే గోదారి జలజలా పారుతున్నా బీడు బారిన భూములు.. సాగు నీటి కోసం దశాబ్దాలుగా రైతన్నలు ఎదురు చూస్తున్నా సాకారం కాని కర్షకుల కల.. కళ్లెదుటే పంటలు ఎండిపోయి కరువు రక్కసి కోరల్లో రైతులు ఉరికొయ్యకు వేలాడే దుస్థితి.. ఇదీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతన్నల పరిస్థితి.. ఈ స్థితిని మార్చివేసి దశాబ్ధాల సాగు నీటి కలను సాకారం చేయడానికి నాడు మంత్రిగా సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు తుమ్మల నాగేశ్వరరావు. కానీ నాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్ట్ ప్రతిపాదనలకే పరిమితమైంది.

## శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా..

నాడు తెలుగుదేశం పాలనలో జిల్లా నుంచి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వర రావు సాగు నీటి కోసం రైతుల కష్టాలు చూసి స్వయాన రైతైన తుమ్మల "పదవులు శాశ్వతం కాదు.. పది తరాలు గుర్తుండేలా సాగు నీటి కష్టాలు తీర్చి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్య శ్యామలం చేయడమే నా ధ్యేయం.. అందుకు గోదావరి జలాలే జిల్లాకు శ్రీ రామరక్ష.." అని భావించారు. నాడే సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు. కానీ నిధుల సమస్యతో ఉమ్మడి రాష్ట్రంలో ఆ కల సాకారం కాలేదు. అనంతరం కేసీఆర్ కేబినెట్ లో తుమ్మలకు అవకాశం దక్కడంతో సీతారామకు పునాది పడింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి 2104 ఎన్నికల్లో తుమ్మల ఓటమి చెందినప్పటికీ కేసీఆర్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ తుమ్మలకు ఏకంగా మంత్రి పదవి ఇచ్చారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా భూముల్లో పచ్చని పంటలు పండాలంటే సాగు నీటి ప్రాజెక్ట్ ఎంతో అవసరమని భావించిన తుమ్మల గోదావరి జలాలను లిఫ్ట్ చేసేలా తనకున్న అనుభవంతో ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో గోదావరి జలాలను పారించాలన్న తలంపుతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సాగు నీటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ కోటి ఎకరాల మాగాణం చేయాలనే సంకల్పంతో ఉన్న కేసీఆర్ తుమ్మల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి ప్రాజెక్ట్ పేరును శ్రీ రాముడు కొలువైన ప్రాంతం భద్రాచలం కావడంతో "సీతారామ" ప్రాజెక్ట్‌గా నాడు కేసీఆర్ నామకరణం చేశారు.

## శంకుస్థాపన చేసింది కేసీఆరే..

సీతారామ ప్రాజెక్ట్ కు 2016 ఫిబ్రవరి 16న నాటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. గోదావరి నదిపై కాటన్ నిర్మాణం చేసిన దుమ్ముగూడెం ఆనకట్టకు దిగువన సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణం చేసి 70 టీఎంసీల సామర్థ్యంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో 7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేలా ఈ ప్రాజెక్ట్ రూపకల్పన చేశారు. సీతమ్మ సాగర్ బ్యారేజ్ 36 టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం జరుగుతుండగా గోదావరి జలాలను లిఫ్ట్ చేసి స్టోర్ చేసేందుకు రిజర్వాయర్లు నిర్మాణం చేశారు. ప్రాజెక్ట్ కు శంకుస్థాపన జరిగి ఏడు సంవత్సరాలు అవుతున్నా ప్రాజెక్ట్ ఇంకా పూర్తవలేదు. గతంలో మంత్రిగా తుమ్మల ఉన్న సమయంలో వారానికి ఓసారి ప్రాజెక్ట్ పనులను మానిటరింగ్ చేసేవారు. కానీ 2018 ఎన్నికల్లో తుమ్మల ఓటమితో సీతారామ ప్రాజెక్ట్ పనులకు గ్రహణం పట్టింది.

## మళ్లీ పనుల వేగవంతం..

రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా తుమ్మలకు అవకాశం దక్కడంతో సీతారామ ప్రాజెక్ట్ పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. గత ఐదేళ్లుగా నత్తనడకన సాగిన సీతారామ ప్రాజెక్ట్ పనులపై ప్రత్యేక శ్రద్ధ నిలిపారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే పట్టుదలతో మంత్రి తుమ్మల ఉన్నారు. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడం కోసం అధికారులతో ఇటీవలే రివ్యూ చేశారు. దమ్మపేట మండలం గండుగులపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి రివ్యూ మీటింగ్ లో నిధుల సమస్యతో పాటు భూ సేకరణ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, లింక్ కెనాల్స్, రైల్వే రోడ్ క్రాసింగ్ అంశాలపై సమీక్ష చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ లను ఆదేశించారు. అలాగే పాలేరు లింక్ కెనాల్‌పై అధికారులకు తుమ్మల దిశా నిర్దేశం చేశారు. సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు పారేలా పాలేరు లింక్ కెనాల్ ను పూర్తి చేస్తే జిల్లా అంతటా సాగు నీటి కష్టాలు తీరి దశాబ్ధాల సాగు నీటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తుమ్మల భావిస్తున్నారు.

ఏన్కూరు రెగ్యులేటర్ వరకు కాల్వలు పూర్తి చేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా సత్తుపల్లి ప్రాంతానికి, బోనకల్ బ్రాంచ్ కెనాల్ ద్వారా వైరా, మధిర నియోజకవర్గాలకు గోదావరి జలాలు పారేలా తుమ్మల అధికారులకు సూచనలు చేశారు. పాలేరు లింక్ కెనాల్ పూర్తి చేసి పాలేరు వరకు గోదావరి జలాలను తరలిస్తే పాలేరు రిజర్వాయర్ నుంచి వైరా రిజర్వాయర్ అక్కడి నుంచి సాగర్ ఎడమ కాల్వల ద్వారా గోదావరి జలాలు పొలాలకు అందుతాయి. సహజంగా గోదావరికి జూన్, జులై నెలలో వరదలు వచ్చిన సందర్భంలో గోదావరి జలాలను లిఫ్ట్ చేసి పాలేరు వైరా రిజర్వాయర్ లను నింపొచ్చు. అప్పుడు వానాకాలం పంటలకు ఏ ఇబ్బంది ఉండదు. నాగార్జున సాగర్ ఆగస్ట్ తరువాతే నిండుతుంది. దాంతో వానాకాలం గోదావరి నీళ్లతో రబీ పంటలు పండించే అవకాశం ఉంది. గోదావరి, కృష్ణా రెండు నదులు, రెండు బేసిన్ల మధ్య రెండు పంటలు పండితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారనుంది. తుమ్మల పట్టుదల ఫలించి ఈ ఐదేళ్లలో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సశ్యశ్యామలం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అపర భగీరధుల్లా చరిత్రలో నిలిచిపోతారనే ప్రశంసలు వినిపిస్తున్నాయి.



# కెరటంలా ముందుకెళ్లాలి..





(మొదటిపేజీ తరువాయి..)

ఆదినారాయణ అన్నారు. టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్143) యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సామాజిక ఉద్యమకారుడు బానోత్ భద్రూనాయక్ తదితరులు సోమవారం కెరటం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఖమ్మం నగరం లోని ప్రెస్ క్లబ్ లో కెరటం మీడియా ఇంచార్జ్ వనం నాగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నేతలు ఆకుతోట ఆదినారాయణ తదితరులు మాట్లాడుతూ.. గడిచిన నాలుగేండ్లలోనే కెరటం మీడియా సంస్థ ప్రజలకు చేరువ అయిందన్నారు. ప్రతీ సంవత్సరం పలువురి సక్సెస్ స్టోరీలతో ప్రత్యేక సంచికలు విడుదల చేసి పత్రికా రంగంలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని, అది ఒక్క కెరటం మిడియాకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి జానీ పాషా, జిల్లా భాద్యులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, టౌన్ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి, కాపర్తి నరేంద్ర, కెరటం న్యూస్ దిన పత్రిక రిపోర్టర్లు జెల్ది శ్యామ్, ఎం శివకృష్ణ, చాట్ల మిత్ర, కర్నాటి భాస్కర్, నరేంద్ర, మొగపోతుల సతీష్, వనం జాన్ సూర్య ప్రకాష్, వనం సచిన్, ఇర్రి చరణ్, చందు, దిలీప్ ఉత్కంఠం శ్రీను, మంద మోహన్ రావు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, పప్పుల వేణు, జీవన్ రెడ్డి, జక్కుల రమణ, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, టీయూ డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పిన్ని సత్యనారాయణ పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల ఆశ్రమంలో కెరటం క్యాలెండర్ ఆవిష్కరణ...

ఖమ్మం నగరం బల్లేపల్లి లోని మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమం లో కెరటం మీడియా క్యాలెండర్ ను వినూత్నంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెరటం మీడియా ఇంచార్జ వనం నాగయ్య, జంగం లక్ష్మణ రావు, విజయకుమారి, జంగం రాములు, గుంతెటి వీరభద్ర, నాగులపాటి శంకర్, కర్లపూడి నవీన్, గూడ సాయిబాబా, దాసరి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు వనం నాగయ్య, పప్పుల వేణుగోపాల్, పాగా యోనా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మధిర క్యాంపు ఆఫీస్‌కు పోటెత్తిన అభిమానులు



(మొదటిపేజీ తరువాయి..)

అందించి శాలువా కప్పి సత్కరించడానికి పార్టీ శ్రేణులు పోటీపడ్డారు. డిప్యూటీ సీఎంతో సెల్ఫీ దిగడానికి యువకులు ఎగబడ్డారు. ఇదిలా ఉండగా వ్యక్తిగత, సామూహిక సమస్యలపై పెద్ద ఎత్తున వినతి పత్రాలు అందజేశారు. కాజీపురం గ్రామానికి చెందిన వికలాంగురాలు మస్తాన్ బి షేక్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పింఛన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు పింఛన్ రావడంలేదని కుటుంబ సభ్యులు ఆమెను చేతుల మీద తీసుకువచ్చి భట్టి విక్రమార్కకు చూపించి ఆవేదనను వెలిబుచ్చారు. వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి చేయూత పథకంలో భాగంగా పింఛన్ అందజేస్తామని వారికి హామీ ఇచ్చారు.

## క్రీడాకారులను అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొర్రూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి, పూణేలో జరిగిన 67వ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థునిలను మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించారు. మహబూబాబాద్ రీజినల్ పరిధిలోని విద్యార్థులు పి నోయల్, సాయి సిరాజ్, నిజల్ రాబిన్, కే శ్రీమాన్, గౌతమ్, విద్యార్థినిలు అక్షయ రెడ్డి, శ్రీవిద్య, రోధాగ్రేస్, ముసరత్ తబసోన్ లు స్క్వాష్, బ్యాడ్మింటన్ ఆటలో రాష్ట్ర స్థాయిలో గెలుపొంది ప్రథమ, స్థాయిలో గోల్డ్, ద్వితీయ స్థాయిలో సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. నేషనల్ గేమ్ లో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలైన క్రీడాకారులను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య తదితరులు ఉన్నారు.







# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## జిల్లా అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో వివిధ శాఖలచే పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. మధిర మునిసిపల్ పరిధిలో టెండర్ ప్రక్రియ పూర్తయి, పురోగతిలో ఉన్న పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని, ట్రాఫిక్ లేకుండా వుండే రహదారిపై వారికి వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు. ట్యాంక్ బండ్ పై రోడ్డు వెడల్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబారిపేట చెరువులో గణేష్ నిమజ్జనానికి బదులు ప్రత్యామ్నాయ చెరువును గుర్తించాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, భవనాల శాఖచే చేపట్టాల్సిన నూతన పనులు, బిటి రోడ్ల అభివృద్ధి పై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలల భవనాలను, నియోజకవర్గంలో మంజూరు అయి, ఇతర ప్రదేశాల్లో నడుస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో 3 ఎస్సి, 4 బిసి, ఒక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, స్వంత భవనాలు లేని వాటికి స్థల కేటాయింపు అయిన చోట భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాన్నారు. కట్టలేరు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాలిముడి పనులు అసంపూర్తిగానే అప్పగించారని, మిగులు పనులు పూర్తి చేయించాలని అన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ రెండో దశ పనులకు సర్వే ప్రక్రియ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జాలిముడి కుడి, ఎడమ కాల్వల ఆధునికీకరణ చేయాలన్నారు. స్నానాల లక్ష్మీపురం దేవాలయాన్ని అభివృద్ధి పర్చలన్నారు. నదికి ఇరువైపులా స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. మధిర పెద్ద చెరువు, జమలాపురం, ఇంద్రాయ చెరువు బండ్లను అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 131 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు, ఇంకనూ స్వంత భవనాలు లేని పంచాయతీలకు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవాటి జాబితా ఇవ్వాలన్నారు. కనెక్టివిటీ లేని అనుబంధ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 245 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 89 పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టగా, 50 పాఠశాలల్లో పనులు పూర్తికాగా, 14 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పూర్తయి, పునః ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అధికారులు అన్ని పారామీటర్స్ తనిఖీలు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల పూర్తికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అనంతరం రూ. 34 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో ఉపముఖ్యమంత్రి పరిశీలించారు. ఆసుపత్రి ప్లానును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రూ 2.65 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, క్రికెట్ పిచ్, లాంగ్ జంప్ కోర్ట్, అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాల, డిగ్రీ కళాశాల ను పరిశీలించారు. కళాశాల స్థలానికి ప్రహారి గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు మినీ స్టేడియంలో క్రీడా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక జడ్పీ సెంటర్లో రాష్ట్ర మాదిగ చర్మకారుల లెదర్ పరిశ్రమ భూముల లీడ్ క్యాప్ మెగా లెదర్ పార్క్ ను కృషి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేసినారు. అనంతరము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర మాదిగ చర్మకారుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటికల లత చర్మకారుల రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు ఎప్పుడు న్యాయం జరుగుతుందని అదేవిధంగా ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా దళితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి లెదర్ పార్క్ ను మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు అదేవిధంగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి దానికి చర్మకారుల సంఘం అండగా ఉంటుందని ఆమె తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందికట్ల ధనలక్ష్మి మరియు కుక్కల వెంకటరమణ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి చిలపాక రమణ మల్లెపాకు రమాదేవి జిల్లా సహాయ కార్యదర్శి గరిక బాలమ్మ కుక్కల వెంకమ్మ కుక్కల సత్యవతి, గరిక సుగుణ మరియు చర్మకారుల రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీను దోమ్మటి ఇమాన్యులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాజేశ్వరపురంలో
# క్రికెట్ కిట్ల పంపిణీ

నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

రాజేశ్వరపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు, యూత్ కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ట్రస్ట్ నుండి క్రికెట్ కిట్లు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తన్నీరు కృష్ణయ్య అదేవిధంగా కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దండా సత్యనారా యణ, దండా రామకృష్ణ, దండా వెంకటేశ్వర్లు, పగిళ్ల రమణ, కాంగ్రెస్ యూత్ నాయకులు టెడ్డీబేర్ నవీన్, మునగంటి విష్ణు, యర్రబోయిన వినోద్, యర్రబోయిన జనార్దన్, నవంబర్ పిచ్చయ్య, బాబు, ముత్తయ్య, వెంకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం
- ఎస్టిఎఫ్ క్యాలెండర్ 2024 ఆవిష్కరణ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎస్ టి ఎఫ్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ 2024 సంవత్సరం క్యాలెండర్ ను ప్రజాభవన్లో ఉద్యోగుల ఉపాధ్యాయుల సమక్షంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్, ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో అన్ని రకాల చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, రాష్ట్ర అధ్యక్షులు యూ. పోచయ్య, ఉపాధ్యాయులు, ఉద్యోగులు భట్టి





విక్రమార్కను సత్కరించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఎస్ టి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ నూతనంగా కొలువు తీరిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం విద్య బలోపేతానికి కృషి చేస్తుందని ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే చర్యలకు ఎస్టిఎఫ్ పక్షాన సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సిపిఎస్ రద్దు 317 జీవో బాధితుల సమస్యల పరిష్కారం, ట్రెజరీల్లో పేరుకుపోయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని అశాస్త్రీయంగా పాఠశాలల్లో అమలవుతున్న ఉన్నతి ఎఫ్ ఎల్ ఎన్ విద్యా కార్యక్రమాల్ని ఉపాధ్యాయులతో సమీక్షించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఇబ్బందిగా పరిణమించిన కార్యక్రమాలపై పున సమీక్ష నిర్వహించాలని ఎస్.టి.ఎఫ్ నాయకులు భట్టి విక్రమార్కకి వినతిపత్రం అందించారు.

## గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లు

# మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి

## లేకుంటే థియేటర్లు దగ్గర ఆందోళనలు చేస్తాం: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైనటువంటి మార్క్స్ ,లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ),భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీలు అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా ఆయా సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోటా రమేష్, ఆనగంటి వెంకటేశ్, ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు లు మాట్లాడుతూ గుంటూరు కారం సినిమా చిత్ర బృందం, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాసు తక్షణమే క్షమాపణ చెప్పాలి. సినిమాలో విలన్ల పాత్రలకు సంబంధించి సమ సమాజం కావాలని ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్, లెనిన్ పేర్లు పెట్టడం వారిని అవమానించడమే. సినిమాలో మహనీయులను అగౌరపరి చే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని డివైఎఫ్ఐ-ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పెట్టుబడిదారీ విధానాల ఆలోచనలు కనుగుణంగా సినిమాలు తీయడం పలువురి డైరెక్టర్లకు ఆనవాయితీగా మారింది. వాస్తవాలను వక్రీకరించే విధంగా సినిమాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా నేడు వస్తున్న సినిమాలు చరిత్రను వక్రీకరణ చేసి తీసుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ కు నిజంగా సిద్ధ శుద్ధి ఉంటే ప్రపంచ మానవాళి,విప్లవాలకు దారులు చూపిన మార్క్స్ లెనిన్ల జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగపడే విధంగా సినిమాలు తీయగలరా అని ప్రశ్నించారు.? మార్క్స్, లెనిన్ రచించిన సిద్ధాంతం ఆధారంగా అనేక దేశాల్లో విముక్తి పోరాటాలు జరిగాయని, పేదరికం నుండి విముక్తి పొందారని అలాంటి మహోన్నత వ్యక్తులు పేర్లను విలన్లుకు పెట్టడం సిగ్గుచేటు తివిక్రమ్ తక్షణమే వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ- డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తన్నాయి. లేకపోతే థియేటర్లు ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.




# దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

- ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా వారు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ముగ్గురు దివ్యాంగులకు డిస్ట్రిక్ట్ ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై వాసవి (ఎన్నారై-విఏ) వారి చేతుల మీదుగా ముగ్గురికి వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నారై వాసవి క్లబ్ ఆఫ్ అమెరికా వారు ఖమ్మంలో ఎన్నారై-విఏ వారు రోటరీ క్లబ్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ.. అందులో భాగంగా డిఎన్ఎఫ్ కార్యాలయం సందర్శించారు. ఎన్నారై ఫౌండేషన్ చేస్తున్న వివిధ కార్యక్రమాలను అందులోనూ అమెరికా లో తమ సహచర మిత్రులైన ఎన్నారై ఫౌండేన్ వారు చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ వారు చేస్తున్న కార్యక్రమాలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై- విఏ సభ్యులతో పాటు ఎన్నారై ఫౌండేషన్ సభ్యులు బయ్యన బాబురావు శ్రీ బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, వేములపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పే బ్యాక్ సొసైటీ మరియు జంగం ఫ్యామిలీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని రిషి గ్లోబల్ స్టడీ హాల్ నందు పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ రావు, సి హెచ్ కనకయ్య, జమ్మి జైపాల్, నాగులపాటి శంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ జంగం సంజీవరావు , డా.వేము గంగరాజు, డి.ఈ.చింతమాల. నాగేశ్వరరావు, శాన్వి హాస్పిటల్ డా.శివకృష్ణ , దుర్గా విరంచి హాస్పిటల్ డా.కిరణ్ కుమార్ హాజరై "పే బ్యాక్ సొసైటీ" మరియు "జంగం ఫ్యామిలీ" క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే బ్యాక్ సొసైటీ - జంగం ఫ్యామిలీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల విద్య కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయం అని ముఖ్యంగా విద్యతోనే సామాజిక సమాజ అభివృద్ధి సాధ్యమని ఆదిశగానే జ్యోతిబా పూలే, డా.బిఆర్ అంబేద్కర్లు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ దేశాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అంటూ తద్వారా ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల వారికి సమాన అవ కాశాలు కల్పిం చారని పేర్కొ న్నారు. అదే కోణంలో పే బ్యాక్ టూ సొసైటీ జంగం ఫ్యామిలీ సభ్యులు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగ స్తులు కర్లపూడి నవీన్, జంగం. జయకర్, బి. ఓమోహన్, జి.సాయిబాబు, నిమ్మతోట రవీందర్, రెంటాల భరత్, కందుల.విజయ్, తోటమళ్ల. రామకృష్ణ , మిల్కిరాజ్, రవి, కనకరాజు, జంగం.రాజు, రాంచంద్రయ్య అలాగే జర్నలిస్టులు పప్పుల వేణుగోపాల్, పాగా యోన, రాంబాబు, వరికుటి.మోహన్ పాల్గొన్నారు.





# ఘనంగా డాక్టర్ సుబ్బారావు జన్మదిన వేడుక

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

జాతీయ ఉత్తమసేవా అవార్డు గ్రహీత, సామాజిక సేవకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ వరికూటి సుబ్బారావు జన్మదిన వేడుక మంగళవారం ఖమ్మం లో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయనకు టీఎన్జీఓస్ నాయకులు, ఎస్ సి, ఎస్ టి ఉద్యోగులు, పే బ్యాక్ సోసైటీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సి ఎస్ టీ ఉద్యోగ సంఘ మరియు టీఎన్జీవో జిల్లా నాయకులు జమ్మి జైపాల్ విజయ్ కుమార్, కందుల విజయ్, పే బ్యాక్ టు సొసైటీ స్థాపకులు జంగ%శీ% లక్ష్మణరావు, ఖమ్మం సవ్వడి సెల్ పాయింట్ ప్రొప్రైటర్ ఫిరంగి శ్రీనివాస్ (వాసు) సీనియర్ జర్నలిస్టులు పప్పుల వేణుగోపాల్, వనం నాగయ్య రిటైర్డ్ హెచ్ఎం చిలక బత్తిన కనకయ్య తదితరులు డాక్టర్ గారికి శుభాకాంక్షలు తెలియజేసినారు.



# మధిర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

- మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు వేసి అభివృద్ధి చేస్తాము
- విద్యా వైద్యం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి
- సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణకు చర్యలు
- అఖిలపక్ష నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. మంగళవారం మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందించడానికి అఖిలపక్ష నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, టీఆర్ఎస్, తెలుగుదేశం, బిజెపి, సిపిఐ, సిపిఐ ఎం నాయకులు హాజరైనారు. నియోజకవర్గ అభివృద్ధి యాక్షన్ ప్లాన్ రూపొందించడానికి వారితో గంటన్నర పాటు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సిన పనుల గురించి పార్టీల వారీగా ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మధిర పట్టణ అభివృద్ధికి ఔటర్ రింగ్ రోడ్డు వేసి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తానని వెల్లడించారు. . మధిర నుంచి అంబార్పేట మీదుగా హైదరాబాదుకు వాహనాల రాకపోకలు పెరిగిన క్రమంలో చెరువు కట్టను విస్తరించి కట్ట పైన రోడ్డు వెడల్పు చేయడానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మధిర పట్టణంలో గత కొంత కాలం నుంచి వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వారు వ్యాపారం చేసుకోవడానికి రోడ్డును కేటాయించి అక్కడ వారి వ్యాపారం సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. మధిర పట్టణంలో పూర్తిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మధిర నియోజకవర్గంలోని జాలుముడి, కట్టలేరు, పండ్రేగుపల్లి సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, లెఫ్ట్, రైట్ కెనాల్స్ పనులను పూర్తి చేయించి మరింత ఆయ కట్టును సాగులోకి తీసుకొస్తామని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తాను కృషి చేస్తానని, అభివృద్ధికి అన్ని రాజకీయ పక్షాలు సంపూర్ణంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని ఎన్నికల తర్వాత తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మధిర నియోజకవర్గ అభివృద్ధికి కీలక సూచనలు చేశారు. మధిరను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని, ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని, మధిరలో పలు రైళ్లు ఆపడానికి చర్యలు తీసుకోవాలని, డిపోలో బస్సుల సంఖ్య పెంచడంతో పాటు స్టాఫ్ నియామకం చేయించాలని, పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్, ధర్నా చౌక్, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి, లెదర్ పార్క్ ప్రారంభానికి తగిన చర్యలు, వైరా నుంచి ఎర్రుపాలెం వరకు డబుల్ రోడ్డు వేయించాలని, మధిర పట్టణాన్ని సుందరీకరణ చేయాలని, పంప్ హౌస్ వద్ద ఖాళీగా ఉన్న మున్సిపల్ స్థలంలో పార్కును ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ సెంటర్ నుంచి తాళ్లూరు ఎక్స్ రోడ్ వరకు డబుల్ రోడ్డు వేయించడం తో పాటు శివాలయం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయించాలని, తహశీల్దార్ కార్యాలయం పక్కన మెయిన్ రోడ్ లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయించాలని భట్టి విక్రమార్క కు విజ్ఞప్తి చేశారు. జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని టెంపుల్ సిటీగా, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరగా టెంపుల్ అభివృద్ధికి కావలసిన యాక్షన్ ప్లాన్ తాను రెడీ చేయిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులకు వివరించారు. అఖిలపక్ష నాయకులు ఇచ్చిన సలహాలు సూచనలతో పాటు నియోజకవర్గంలో ఇందిరమ్మ డైరీ ఏర్పాటు చేసి ఉపాధికి బాటలు వేయనున్నట్లు వెల్లడించారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా వారికి డిప్యూటీ సీఎం భట్టి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, వైస్ చైర్మన్ శీలం విద్యా లత, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ రామనాథం, మల్లాది హనుమంతరావు, మార్నేటి పుల్లారావు, బిజెపి నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, సిపిఐ నాయకులు బెజవాడ రవి, సిపిఐ ఎం నాయకులు శీలం నరసింహారావు, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో, మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పాతర్లపాడు, జింకలగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో, మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## తలసేమియా చిన్నారులకు రక్తదానం



కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి

కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామ పంచాయితీ లో తలసేమియ వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్త దాన శిబిరం పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారి అభిమానులు ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యం లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్ద మునగాల సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను హాజరు అయి రక్త దాన శిబిరంను ప్రారబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయాలని రక్త దానం చేయడం వలన మన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్ని దానాల కన్న రక్త దానం మిన్న అని పొంగులేటి శ్రినన్న ఇన్స్పిరేషన్ తో సేవాకార్యక్రమాలు చేస్తున్నామని .రంజిత్ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా వుంటాడని పొంగులేటి శ్రీనన్నకు వీరాభిమాని అని రంజిత్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ శిబిరం లో 70



మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉటుకూరి రంజిత్ దొడ్డ బాబు నరేంద్ర నాయుడు పపగంటి చిన్నబాబు నున్న సత్యనారాయణ నాగేశ్వర రావు బండి నాగేశ్వరావు బొడ్డు నారసింహారావు నక్క కిషోర్ దుంపల కిషోర్ దేవర కొండలు తదితరలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర మండలం మాటూరు పేట గ్రామానికి చెందిన పాగోలు లలిత కి అనుకోని అనారోగ్యంతో తుంటి దగ్గర అరిగిపోయిన ఎముకలు. ఎముకలు అరిగిపోవడంతో చిన్న వయసులోనే నడవలేని పరిస్థితిలో ఉందని నిన్న వార్త ల్లో వచ్చిన కథనానికి స్పందించి మధిర జి ఆర్ పి రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి గారు బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందించడం జరిగింది ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ లలిత పరిస్థితి చాలా దీనమైన స్థితిలో ఉందని దాతలు ముందుకు వచ్చి లలిత కి తోచిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదరణ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహారిని జిఆర్పి హోమ్ గార్డ్ వెంకన్న గార్లు పాల్గొన్నారు.

**లలిత ఫోన్ నెంబర్ 7702502523**



## యూరియా కొరతను అధిగమించాలి: మంత్రి తుమ్మల

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సచివాలయంలో డైరెక్టర్ అగ్రికల్చర్ వారితో సమీక్ష నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో నమోదైన యూరియా కొరతకు సంబంధించిన సమస్యలను సమీక్షించారు. దీని పై వ్యవసాయ సంచాలకులు వివరిస్తూ ఇట్టి వాళ్ళ జరిగిన లారీల సమ్మె కారణంగానే యూరియా కొరత ఏర్పడిందని, వారి సమ్మె నిష్కరించడంతో. ప్రస్తుతం అన్ని జిల్లాల్లో సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మిర్చి ధర మరియు తెగుళ్ల నియంత్రణ చర్యలలో ఇటీవల మార్కెట్ సంబంధిత సమస్యల గురించి సమీక్షించారు. రైతుల ఆధాయని పెంచడం మరియు పంటల పై విధ్యాన్ని పెంచడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతు వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ పంటలకు కావాల్సిన విత్తన లభ్యత అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక వరి పంటను ఎగుమతి దిశగా భారత ప్రభుత్వానికి నివేధికా సమర్పించే విధముగా ప్రణాళికను సిద్దం చేయమని సూచించారు.